## యాడికి పి హెచ్ సి లో బ్యానర్ ఆవిష్కరణ




యాడికి, ఏప్రిల్ 24 (అనంత ప్రభ)

జిల్లా మలేరియా అధికారి డి ఓబులు ఆదేశాల మేరకు శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పరమేశ్వర్, డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు నేడు ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా బ్యానర్‌ను ఆవిష్కరించారు. అలాగే నేడు ఉదయం 9 గంటలకు గ్రామంలో మలేరియా నివారణపై ప్రజలకు అవగాహన కల్పించేలా ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇదే సందర్భంగా కోనుప్పలపాడు,కమలపాడు, నిట్టూరు సచివాలయ పరిధిలో గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన అన్ని రకాల రక్త పరీక్షలు చేశారు. ప్రసవాల కోసం 108 అంబులెన్స్ సేవల ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ జుబేదా, పీహెచ్ ఎన్ శోభ కుమారి, ఏఎన్ఎంలు, ఎం ఎల్ హెచ్ పిలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గ్రామాభివృద్ధికి పంచాయతీరాజ్ వ్యవస్థ కీలకం



యాడికి, ఏప్రిల్ 24 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వీరరాజు మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధికి పంచాయతీరాజ్ వ్యవస్థ వెన్నెముకలాంటిదని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయడంలో పంచాయతీరాజ్ సంస్థలు ముందంజలో ఉన్నాయని తెలిపారు.

అనంతరం సిబ్బందికి జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది హేమాద్రి, బత్తల రాణి, కార్తీక్, మీనా, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.


## ఉత్తమ స్వచ్ఛరథం ఆపరేటర్ చాంద్ భాషాకు సన్మానం



యాడికి, ఏప్రిల్ 24 (అనంత ప్రభ )

జిల్లా పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా అనంతపురంలోని డి.పీ.ఆర్.సి సమావేశ మందిరంలో స్వచ్ఛరథం ఉత్తమ ఆపరేటర్‌గా చాంద్ భాషాను ప్రశంసాపత్రం అందజేసి సన్మానించారు. అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు చేతుల మీదుగా ఈ సత్కారం జరిగింది. యాడికి మండల పరిధిలోని గ్రామ పంచాయతీలలో షెడ్యూల్ ప్రకారం స్వచ్ఛరథం తిప్పుతూ ప్రజల ఇళ్లలోని డ్రై వేస్ట్ సేకరించి, వాటికి బదులుగా నిత్యావసర వస్తువులు అందిస్తూ ప్రజల్లో పారిశుధ్యంపై అవగాహన కల్పించినందుకు ఈ గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా చాంద్ భాషా మాట్లాడుతూ అవార్డు రావడం తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. తనకు సహకరించిన తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, ఎంపీడీవో వీరరాజు, డిప్యూటీ ఎంపీడీవో శశికళ, యాడికి మండల టిడిపి నాయకులు పంచాయతీల సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు

## అంతిమయాత్రకే దారి కరువు



యాడికి, ఏప్రిల్ 24 (అనంత ప్రభ )

యాడికి మండల కేంద్రంలోని కోన రోడ్డు సమీపంలో ఉన్న హిందూ స్మశానవాటిక దయనీయ స్థితిలో ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాన్ని మోస్తూ లోపలికి తీసుకెళ్లడానికి కూడా సరైన దారి లేకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రోడ్డు పక్కన వ్యర్థాలు వేయడంతో స్మశానవాటిక ప్రవేశ మార్గం పూర్తిగా మూసుకుపోయిందని ఆరోపించారు. అంతేకాకుండా స్మశానవాటిక లోపల కూడా చెట్ల కంపలు, ముళ్లపొదలు విస్తరించి ఉండడంతో అంతిమ సంస్కారాలు నిర్వహించడం కష్టసాధ్యంగా మారిందన్నారు. కనీస మౌలిక వసతులు, తాగునీరు వంటి సదుపాయాలు కూడా లేవని వాపోయారు. అంతిమ యాత్రకు వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి స్మశానవాటికకు సరైన దారి, శుభ్రత చర్యలు, అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు

## కోనుప్పలపాడులో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం




యాడికి, ఏప్రిల్ 24 (అనంత ప్రభ)

యాడికి మండలం కోనుప్పలపాడు గ్రామంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల తహసిల్దార్ ప్రతాపరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో శశికళ ఆధ్వర్యంలో చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్లాస్ వన్ కాంట్రాక్టర్, టీడీపీ సీనియర్ నాయకుడు చవ్వా గోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చవ్వా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధికి పంచాయతీరాజ్ వ్యవస్థ కీలకమని, గ్రామాల స్వయం పాలనకు ఇది బలమైన పునాదిగా నిలుస్తోందన్నారు. గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, మాజీ సర్పంచ్ మార్కె రామలక్ష్మమ్మ, మార్కె రామాంజినేయులు, రామకృష్ణ, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి బూత్ కమిటీ సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



సత్య సాయి జిల్లా, ఏప్రిల్ 24( అనంత ప్రభ)

సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి బూత్ కమిటీ సమావేశం లో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లాలోని పోలింగ్ బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకం, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మీద మరియు పంచాయతీ బూత్ కన్వీనర్లతో విస్తృతస్థాయి అవగాహన సమావేశం కార్యక్రమంలో పాల్గొన్న.. మాజీ మంత్రివర్యులు, వై-యస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, ఉషశ్రీ చరణ్ , రాప్తాడు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మరియు హిందూపురం పార్లమెంట్ అబ్జర్వర్ రమేష్ రెడ్డి, రాష్ట్ర బూత్ కమిటీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్ రెడ్డి , హిందూపురం నియోజకవర్గ ఇంచార్జ్ టి ఎన్. దీపిక, మడకశిర సమన్వయకర్త ఈరలకప్ప , జిల్లా బూత్ కన్వీనర్ నాగమల్లేశ్వర్ రెడ్డి, జిల్లాలోని మండలాల బూత్ కన్వీనర్లు, పంచాయతీ కన్వీనర్లు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బంధువులు లేని కుటుంబానికి భరోసాగా ఫౌండేషన్ సభ్యులు



యాడికి, ఏప్రిల్ 24 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన ఎల్లుట్ల నల్లమ్మ (80) అనారోగ్యంతో మృతి చెందారు.మృతురాలికి ఇద్దరు కుమార్తెలు మాత్రమే ఉండగా, బంధువులు ఎవరూ లేకపోవడంతో అంత్యక్రియలు నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులను సంప్రదించగా,సమాచారం అందుకున్న వెంటనే ఫౌండేషన్ సభ్యులు మృతురాలి చివరి యాత్రను వారి సాంప్రదాయ పద్ధతిలో పూర్తి చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. బంధువులు ఎవరూ లేక అంత్యక్రియలు ఎలా నిర్వహించాలో తెలియక ఆందోళన చెందుతున్న సమయంలో ఫౌండేషన్ సభ్యులు అందించిన సహాయం మరువలేనిదని మృతురాలి కుమార్తెలు భావోద్వేగంతో తెలిపారు. ఫౌండేషన్ సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలు చూసి ఎం. రామాంజనేయులు(ఆర్ఎంపి) కూడా ప్రభావితులై, తాను కూడా సేవా కార్యక్రమాల్లో భాగస్వామి అవుతానని అంత్యక్రియల కార్యక్రమంలో పాల్గొన్నారు. యాడికి పరిసర గ్రామాల్లో అనాధలు, బంధువులు లేని వారు లేదా పాడె మోయడానికి మనుషులు రాని పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్‌ను సంప్రదించాలని సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు చందగాని ధ్రువనారాయణ, చింతా నరసింహ, బోయ అశోక్, ఎం. రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరులో త్రాగునీటి సమస్య లేదని నిరూపించగలరా..? -- టీడీపీకి వైసీపీ నేత కొట్టాల రాజు సవాల్




ఆలూరు, ఏప్రిల్ 24 (అనంత ప్రభ)

ఆలూరు నియోజకవర్గంలో త్రాగునీటి సమస్య లేదని నిరూపించగలరా అంటూ వైసీపీ సమాచార హక్కు చట్టం విభాగం జిల్లా ఉపాధ్యక్షులు కొట్టాల రాజు టీడీపీ నాయకులకు సవాల్ విసిరారు. శుక్రవారం ఆలూరు ఆర్ అండ్ బి అతిథి గృహంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఇటీవల అంబేద్కర్ సర్కిల్ వద్ద ఎమ్మెల్యే విరూపాక్షి నిర్వహించిన ధర్నా ప్రజల్లో ఉన్న నీటి సమస్యకు నిదర్శనమని తెలిపారు. నియోజకవర్గంలో ఎలాంటి సమస్య లేదని టీడీపీ నాయకులు మీడియా ద్వారా చెప్పడం వాస్తవాలకు విరుద్ధమని విమర్శించారు. ఎం.కొట్టాల గ్రామం నుంచి 100 మందికి పైగా ప్రజలు నీటి సమస్యతో వచ్చారని, ప్రజలకు ఇబ్బందులు ఉన్నందుకే ధర్నా నిర్వహించాల్సివచ్చిందన్నారు.

కొంతమంది టీడీపీ నాయకులు అసెంబ్లీకి రావాలని సూచిస్తున్నారని, ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీలోకి వెళ్లి ప్రజల సమస్యలపై గళం విప్పుతామని తెలిపారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్‌లు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారంపై కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. సీసీ రోడ్లు, సచివాలయం, హెల్త్ సెంటర్ వంటి పనులు గత వైసీపీ ప్రభుత్వంలోనే మంజూర-య్యాయని, ఎన్నికల కోడ్ కారణంగా ఆగిపోయాయని తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వాటిని పూర్తి చేసి తమదిగా చెప్పుకోవడం సరికాదన్నారు.ఎం.కొట్టాలలో బోర్లు తవ్వించినా ఉప్పు నీరు వస్తోందని, నాలుగు బోర్లు ఉపయోగం లేకుండా పోయాయని చెప్పారు. ప్రజలకు శుద్ధమైన త్రాగునీరు అందించేందుకు సమ్మర్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మల్లికార్జున, అరికెర వెంకటేశులు, భాస్కర్, వీరేష్, రామలింగ, వరుణ్ రాజు, శీను, తిక్క స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అధికారుల రాజకీయ వ్యాఖ్యలు విడ్డూరం: వెల్లాల మధుసూదన శర్మ



ఆదోని, ఏప్రిల్ 24 (అనంత ప్రభ)

మున్సిపల్ అధికారులు రాజకీయ పార్టీలను, నాయకులను విమర్శించడం విడ్డూరంగా ఉందని బీజేపీ నాయకుడు వెల్లాల మధుసూదన శర్మ విమర్శించారు.

గత సోమవారం ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని ఎస్కేడీ కాలనీలో కొన్ని ప్రాంతాల్లో కలుషిత నీరు సరఫరా అయిన విషయాన్ని ప్రత్యక్షంగా, పరోక్షంగా (మీడియా, సోషల్ మీడియా ద్వారా) బయటపెట్టామని తెలిపారు.

దీనిపై మరుసటి రోజు మున్సిపల్ కమిషనర్ స్పందిస్తూ, కొంతమంది రాజకీయ పార్టీ నాయకులు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, వారి మాటలు నమ్మవద్దని చెప్పడం విచిత్రంగా ఉందన్నారు. ఆదోని ప్రజలకు స్వచ్ఛమైన, ఫిల్టర్ చేసిన మంచినీటిని అందిస్తున్నామని కమిషనర్ చెబుతున్నారని, అయితే అదే సమయంలో పైపులైన్ మరమ్మత్తులు ఎందుకు చేపడుతున్నారో ప్రశ్నించారు.

తాను ఎత్తి చూపిన సమస్య వల్లే ఎస్కేడీ కాలనీలో పైపులైన్ రిపేర్ పనులు చేపట్టాల్సి వచ్చిందని, దీనికి సంబంధించిన ఫోటోలను సాక్ష్యాధారాలుగా మీడియాకు విడుదల చేసినట్లు తెలిపారు.

మున్సిపల్ కమిషనర్,అధికారులు ప్రజలకు స్వచ్ఛమైన నీరు, పారిశుద్ధ్య సేవలు, మెరుగైన విద్యుత్ వంటి ప్రాథమిక సదుపాయాలు కల్పించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. రాజకీయాలు చేయాలనుకుంటే ముందుగా ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి రావాలని కమిషనర్‌కు సూటిగా సలహా ఇచ్చారు

## గువ్వల నాగన్న పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



రాప్తాడు రూరల్, ఏప్రిల్ 24 (అనంత ప్రభ )

రాప్తాడు నియోజకవర్గం రూరల్ మండలం చియ్యేడు గ్రామానికి గ్రామానికి చెందిన గవ్వల నాగన్న అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి చియ్యేడు గ్రామంలోని వారి స్వగృహంకు చేరుకుని గవ్వల నాగన్న భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## పంచాయతీ అభివృద్ధి అధికారి అరుణ్ కుమార్ కు ప్రతిభా పురస్కారం



యాడికి, ఏప్రిల్ 24 (అనంత ప్రభ)

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పంచాయతీ అభివృద్ధి అధికారి సాయి అరుణ్ కుమార్‌కు బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డు ప్రదానం చేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ గిరిజమ్మ చేతుల మీదుగా, అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ సమక్షంలో ఈ అవార్డును అందజేశారు. గ్రామీణాభివృద్ధి, పారిశుధ్యం, ప్రజా సమస్యల పరిష్కారం, పంచాయతీ పరిపాలనలో ప్రతిభ కనబరిచినందుకు గాను ఆయనకు ఈ పురస్కారం లభించింది. విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు చేరువగా సేవలందిస్తున్న సాయి అరుణ్ కుమార్‌ను ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా సాయి అరుణ్ కుమార్ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచిన ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది సహకారంతోనే ఈ అవార్డు సాధ్యమైందని తెలిపారు. భవిష్యత్తులో మరింత బాధ్యతాయుతంగా పనిచేసి గ్రామాభివృద్ధికి మరింత కృషి చేస్తానని అన్నారు

## జిల్లాస్థాయి బూత్ కమిటీ సమావేశం



పెనుకొండ, ఏప్రిల్ 24 (అనంత ప్రభ)

నేడు పెనుకొండ నియోజకవర్గం లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జిల్లాస్థాయి బూత్ కమిటీ సమావేశం లో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లాలోని పోలింగ్ బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకం, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మీద మరియు పంచాయతీ బూత్ కన్వీనర్లతో విస్తృతస్థాయి అవగాహన సమావేశం నిర్వహించిన మాజీ మంత్రివర్యులు, శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి ఉషశ్రీ చరణ్ గారు, రాష్ట్ర బూత్ కమిటీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్ రెడ్డి గారు, మరియు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గారు, హిందూపురం పార్లమెంట్ అబ్జర్వర్ రమేష్ రెడ్డి గారు, మడకశిర సమన్వయకర్త ఈరలకప్ప గారు, హిందూపురం సమన్వయకర్త దీపికా గారు, జోనల్ బూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ రెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బూత్ కన్వీనర్ మల్లేశ్వర్ రెడ్డి మరియు జిల్లాలోని నియోజకవర్గాల బూత్ కన్వీనర్లు, జిల్లాలోని మండలాల బూత్ కన్వీనర్లు, పంచాయతీ కన్వీనర్లు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కమ్మూరు రెవిన్యూ లో భూముల రీ సర్వే గ్రౌండ్ ట్రూతింగ్



కూడేరు, ఏప్రిల్ 24 ( అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని కమ్మూరు గ్రామ రెవెన్యూ నందు ప్రభుత్వ ఆదేశాల మేరకు గత నెలరోజులుగా భూముల రీసర్వే కార్యక్రమం వేగవంతంగా జరుగుతోందిని ఆ గ్రామంలోని భూములకు సంబంధించిన రైతులు రీ సర్వే కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలని రీ సర్వే డిప్యూటీ తహాశీల్దారు ప్రసాద్ తెలియజేశారు. భూముల సర్వే జరిగే క్రమంలో రైతులు రీ సర్వే అధికారులకు సహకరించి సర్వే చేయించుకోవాలని వారు తెలిపారు. శనివారం 25-4-2026 తేదీన క్రింద తెలుపబడిన సర్వే నంబర్లకు సర్వే టీం హాజరు అయి సర్వే చేయుదురు. సర్వే నంబర్లు 212,214 సర్వే నంబర్లలో గ్రౌండ్ ట్రు తింగ్ జరుగుతుంది. కావున ఈ సర్వే నంబర్లకు సంబంధించిన రైతులు వారి పొలాల వద్దకు వచ్చి హద్దులు చూపించవలసినదిగా కోరడమైనదిరైతులు అందరు పొలం వద్దకు వచ్చినప్పుడు

గ్రామ సర్వే టీమ్ కు కచ్చితంగా ఈ క్రింది డాక్యుమెంట్స్ అంద చేయాలి. పట్టాదారు పాసుపుస్తకాలు నకలు, అసైన్మెంట్ డీ పట్టా నకలు ,

భూమికి సంభందించి ఏవైనా రిజిస్టర్ డాక్యుమెంట్స్ నకులు,

2 ఫోటోలు, మీ ఆధార్ కార్డు మీ ఫోన్ నెంబర్, ఒకవేళ మీ భూమి చుక్కలు భూమీ ఐ ఉండి గతంలో ఎన్ఓసి వచ్చి ఉంటే వాటి నకలు, ఎన్ఓసి రాకుంటే ఆర్వైచ్ కాఫీ ఈసీ(1956 నుండీ 2025), రిజిస్టర్ డాక్యుమెంట్స్ నకలు కచ్చితంగా ఇవ్వాలి.ఒకవేళ పట్టాదారు మరణించిన, వారి యొక్క మరణ ధృవీకరణ సర్టిఫికెట్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ సమర్పించాలని డిప్యూటీ తహాశీల్దారు ప్రసాద్ తెలిపారు

